దళిత విలేకరిపై మట్టి మాఫియా దాడి

- అక్రమ మట్టి తరలింపు వార్త రాసిన విలేకరిపై విచక్షణారహితంగా దాడి
- దాడి చేసి మంచినీళ్లు ఇవ్వని పైశాచికత్వం
- బూతు మాటలతో చిత్రహింసలు పెట్టిన మట్టి మాఫియా గ్యాంగ్
- వ్యతిరేక వార్తలు రాసే విలేకరుల అంతూ చూస్తామంటూ...బెదిరింపులు
- మా వెనుక నాయకులు, అధికారులు ఉన్నారంటూ వెకిలి నవ్వులు

దాడికి గురైన దళిత విలేకరి

కొండపాక, ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్): కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ శివారులో అక్రమ మట్టితరలింపులకు పాల్పడుతున్న మట్టి మాఫియా గ్యాంగ్ ఓ విలేకరిపై విచక్షణా రహితంగా దాడి చేసిన అమానుష సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాధిత విలేకరి ముత్యాల యాదగిరి కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన వాడు. ప్రస్తుతం ఓ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన నొట్ల కట్టలవుతున్న మట్టి కుప్పలు అనే శీర్షికతో అక్రమ మట్టి తరలింపునకు సంబంధించిన వార్తను రాశాడు. కొమురవెల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన వంతెన నిర్మాణ పనులలో భాగంగా తీస్తున్న మట్టిని అక్రమంగా కొంతమంది రియాల్టర్లు వెంచర్లకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి వ్యాపారానికి సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్న యాదగిరి వార్తను ప్రచురించడంతో వారి దందాకు అడ్డొస్తున్నారనే కారణంతో మంగళవారం మధ్యాహ్నం తిమ్మారెడ్డి పల్లె శివారులో స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్న ముస్త్యాల యాదగిరిని అడ్డుకొని విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. కర్రలు, రాళ్లతో దాడి చేయడంతో యాదగిరి నడవలేని పరిస్థితిలో కూలబడిపోయాడు. ఎండలో దాహంతో బాధపడుతున్న యాదగిరి నీళ్లు ఇవ్వాల్సిందిగా కోరినా కులం పేరుతో ఇష్టం వచ్చిన బూతుమాటలు తిడుతూ పైశాచిక ఆనందాన్ని అనుభవించారు. మా దందాకు అడ్డు వచ్చే ప్రతి విలేకరిని ఇలాగే దొరకబట్టి కొడతామని, మా వెనక నాయకులు, అధికారులు అండగా ఉన్నారని ఎవరు ఏమి పీకలేరంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం అతడిని వారి ద్విచక్ర వాహనం మీద కూర్చోబెట్టుకొని ఎవరూ లేని ప్రదేశంలోకి తీసుకువెళ్లి చంపుతామంటూ హత్యాయత్నానికి పాల్పడగా అందులో ఒకరు, ఇద్దరు వారించి అతనిని తీసుకువచ్చి వెలికట్ట గ్రామ శివారులోని పెట్రోల్ పంపు వద్ద దిగబెట్టి వెళ్ళిపోయారు. తనపై దాడి జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు, సహచర జర్నలిస్టులకు తెలపడంతో అందరూ కలిసి యాదగిరికి అండగా నిలిచి కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టు యాదగిరి పై జరిగిన దాడిని టీయూడబ్ల్యూజే సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కలకుంట్ల రంగాచారి తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుపై దాడి చేసిన ప్రతి ఒక్కరి పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

వాహనదారులకు అవగాహన అవసరం

కొండపాక, ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్):రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వాహనదారులకు ప్రజలకు పోలీసు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు వివరించారు. సిద్దిపేట ఇన్చార్జ్ డిటిఓ లక్ష్మణ్ , ట్రాఫిక్ సీఐ రామకృష్ణ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. హెల్మెట్ సీటు బెల్టు చేయించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన సైనింగ్ బోర్డ్స్, సూచనలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. నిబంధనలు పాటించి వాహనాలు నడిపిన వాహనదారులను అభినందించి గులాబీ పువ్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో, పోలీసు అధికారులు

చలో నల్గొండకు తరలి వెళ్లిన గజ్వేల్ నేతలు

గజ్వేల్, ఫిబ్రవరి 13 (ప్రభ న్యూస్): మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన చలో నల్లగొండ బారీబహిరంగ సభకు మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజ్వేల్ రూరల్ నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నినాదాలు చేసుకుంటూ బస్సుల్లో తరలి వెళ్లారు. తరలిన వారిలో జడ్పీటీసీ పంగ మల్లేశం, మండల నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి,పాల రమేష్ గౌడ్, చిన్న మల్లయ్య తో పాటు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నత్తనడకగా జరుగుతున్న ఉపాధి హామీ పనులు

గజ్వేల్, ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్): గజ్వేల్ మండలంలో ఉపాధి హామీ పని చేసిన కుటుంబాలు చాలా తక్కువగానే ఉన్నాయి. మండల పరిధిలో 25 గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు నత్తన డక కొనసాగుతున్నాయి. ఒకవైపు మల్లన్న సాగర్ ముంపు గ్రామలైన వేముల ఘట్, ఎర్రవల్లి, ఏటిగడ్డ కిష్టాపూర్, బ్రహ్మణ బంజేరు పల్లి, సింగారం, పల్లే పహాడ్ గ్రామాల్లో అసలే పనిని చూపించకపోవడం వలన చేసేదిలేక ఇబ్బందు లుపడుతూ పొరా పనులకు వెళ్తున్న పరిస్థితి నెలకొన్నది. గజ్వేల్ మండలంలో మెత్తం జాబ్ కార్డు 9499 ఉన్నప్పటికీ అందులో యాక్టివ్ జాబ్ కార్డుకుటుంబాలు 6,595లో 18,273 కూలీలలో క్రియశీలకంగా పనిచేసే వారు 11,262 మంది ఉన్నారు. చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనిదినాలు కల్పించాలి. కానీ ఈ ఆర్థిక సంవత్సరం 2023 - 2 4లో గజ్వేల్ మండలం కేవలం 64 కుటుంబాలు మాత్రమే 100 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల తీవ్ర అసంపూర్తి వ్యక్తమవుతుంది.6 వేలకు పైగా కుంటుబాలు ఉంటే వెయ్యి జాబ్‌కార్డులకు ఒక్కరికి చొప్పున 100 రొజులు కల్పించడం పట్ల పని పట్ల అధికారుల శిత్తశుద్ధికి నిదర్శనం.ఈ ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న పనిదినాలు మాత్రం పెరగడం లేదు.

బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి

గజ్వేల్,ఫిబ్రవరి 13(ప్రభన్యూస్):శ్రీగిరిపల్లి గ్రామ బీఆర్ఎస్ ముఖ్య నేతలు ప్రజ్ఞాపూర్ నర్సింలు , పొట్ట చిన్నరాజు, చిన్న మల్లేష్, పెద్దోళ్ల బాలయ్య, సామల భాస్కర్, గజ్జె కుమార్, దాసరి బాల య్య, దాసరి వెంకటేష్‌తో పాటు సుమారు 45 మందికి గజ్వేల్‌లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెంటూరికుమార్, కరుణాకర్, పెద్దోళ్ల నర్సయ్య పొట్ట కృష్ణ బొందయ్యలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్త మిత్రబృందం ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

రక్తదానం చేస్తున్న గజ్వేల్ ఏసీపీ మడత రమేష్

గజ్వేల్, ఫిబ్రవరి 13(ప్రభ న్యూస్): గజ్వేల్ లోని సమీకృత కూరగాయ లో మంగళవారం ఆపన్న హస్త మిత్రబృందం ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ రక్త దానం శిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి,గజ్వేల్ ఏసిపి మడత రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు .అలాగే ఏసిపి రమేష్ నేను సైతం అంటూ రక్త దానం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఏసీలు మాట్లాడుతూ అప్పన్న హస్త మిత్రబృందం సేవలు అభినందనీయమని వినూత్న సేవా కార్యక్రమాలలో మంచి గుర్తింపు తెచ్చుకుని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మరిన్ని సేవలను విస్తృతం చేయాలన్నారు. రక్త దానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 50 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో మా అప్పన్న హస్త మిత్రబృందం అధ్యక్షులు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోషాధి కారి కొల్లూరి శ్యామ్ ప్రసాద్, ఉపాధ్యక్షులు మంగలి సాయి, సభ్యులు కొలిచెలిమే స్వామి, సత్య నారాయణ, కృష్ణ , శ్రీకాంత్, గిరిబాబు, సుంకరి బాల్ కుమార్, అరవింద్, గణేష్, రఘు, రాణి, శిరీషతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నిర్లుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 28.02.2024న మ॥12.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	101042515868	భట్టి రేణుక	తండ్రి భట్టి రాధాకిషన్	ఇంటి నెం. 1 8 147 మెదక్ మున్సిపాలిటీ, గోల్కొండ వీధి, పిల్లిడి దగ్గర, మెదక్ తెలంగాణ - 502110	20-05-2023	2024543.70
జూబ్లీహిల్స్	101042516251	భట్టి రేణుక	తండ్రి భట్టి రాధాకిషన్	ఇంటి నెం. 1 8 147 మెదక్ మున్సిపాలిటీ, గోల్కొండ వీధి, పిల్లిడి దగ్గర, మెదక్ తెలంగాణ - 502110	06-06-2023	887904.40

వేలం తేది : 28.02.2024న మ॥12.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్